# తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరి కమీషన్ హైదరాబాద్

11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్ హిల్స్, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-500004

ఫోన్ నెం.లు: (040) 23397625/23311125 to 28, ఫ్యాక్స్ నెం.: (040) 23397489. వెబ్‌సైట్: www.tserc.gov.in


GE (AF) హకీంపేట లేఖ నెం. 4016/DL/75/E4కు అనుబంధం 'A' తేది 3 ఆగస్టు 2016

## బహిరంగ ప్రకటన

**O.P.No. 15/2016**

గ్యారిసన్ ఇంజనీర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, హకీంపేట వారు డీమ్డ్ డిస్ట్రిబ్యూషన్ లైసెన్సీగా ఉత్తర్వులీయబడినారు. సంబంధీకులందరికి ఇందుమూలముగా తెలియజేయునదేమనగా సదరు డీమ్డ్ డిస్ట్రిబ్యూషన్ లైసెన్సీగా సదరు స్టేషన్ మరియు వారిచే అందించబడుతున్న సౌకర్యాలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ లైసెన్సును కలిగియున్న గ్యారిసన్ ఇంజనీర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, హకీంపేట వారు, FY 2016-17 కొరకు టారిఫ్ నిర్ణయం నిమిత్తం ప్రతిపాదనలను దాఖలు చేశారు. సదరు ఫైలింగ్ **O.P.No.15/2016** లో గౌరవనీయ కమీషన్ వారిచే నమోదుగావించబడినది.

ఫైలింగ్స్ మరియు పైన తెలిపిన ప్రతిపాదనల యొక్క కాపీలు గ్యారిసన్ ఇంజనీర్ కార్యాలయము, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, హకీంపేట, సికింద్రాబాద్-500014 నందు లభ్యతకు ఉంచబడినవి. ఆసక్తిగల వ్యక్తులు టారిఫ్ ప్రతిపాదనల యొక్క సదరు ఫైలింగ్సును తనిఖీ చేసుకోవచ్చును/పరిశీలించుకోవచ్చును మరియు పైన తెలిపిన కార్యాలయము యొక్క కార్యాలయ వేళల్లో వాటికి సంబంధించిన నోట్సును ఉచితంగా వ్రాసుకోవచ్చును. ఈ ప్రతిపాదనలు www.tserc.gov.inనందు కూడా లభ్యమగును. ఈ ఫైలింగ్స్ యొక్క కాపీని నగదు రూపంలో ఒక్కొక్క పేజీకి రూ. 2 రేటు చొప్పున ఫోటో కాపీయింగ్ ఛార్జీలను చెల్లించిన మీదట 8-8-2016 నుండి పైన తెలిపిన కార్యాలయము నుండి పొందవచ్చును.

డిస్ట్రిబ్యూషన్ కంపెనీ యొక్క టారిఫ్ ప్రతిపాదనల యొక్క ఫైలింగ్ మీద ఏమైనా అభ్యంతరాలు/సూచనలను మద్దతు మెటీరియల్ తోపాటు **31-8-2016 సా. 5.00 గం.లలోగా** చేరునట్లుగా రిజిస్టర్ పోస్ట్ ద్వారా పైన తెలిపిన చిరునామాకు పంపవచ్చును లేదా పైన తెలిపిన చిరునామా వద్ద స్వయంగా అందజేయవచ్చును. వాటి యొక్క కాపీని పైన తెలిపిన చిరునామా వద్ద కమీషన్ సెక్రటరి, TSERCకి కూడా దాఖలు చేయవలెను లేదా **secy@tserc.gov.in** కు ఈమెయిల్ చేయవలెను. అభ్యంతరాలు/సూచనలు తప్పనిసరిగా సంతకం చేయబడవలెను మరియు అభ్యంతరాలు/సూచనలు పంపుతున్న వ్యక్తుల యొక్క పూర్తి పేరు మరియు తపాలా చిరునామాను కలిగి యుండవలెను. ఏదేని సంస్థ లేదా వినియోగదారుల యొక్క ఏదేని కేటగిరి తరఫున అభ్యంతరాలు/సూచనలు దాఖలు చేయబడినట్లైతే, వాటిని స్పష్టంగా పేర్కొనవలెను. అభ్యంతరదారు స్వయంగా విచారించబడగోరినట్లయితే కూడా దానిని కూడా నిర్దిష్టంగా పేర్కొనవలెను. అభ్యంతరం/సూచన www.tserc.gov.in నందు లభ్యమయ్యే రెగ్యులేషన్ నెం. 2/2015లో కమీషన్ చే నిర్దేశించబడిన ఫార్మేట్ లో ఉండవలెను.

**గ్యారిసన్ ఇంజనీర్, మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, హకీంపేట.**